# ఏపీ రెరాలో ప్రాజెక్టుల నమోదుకు చివరి తేదీ 15

అమరావతి (ఆంధ్రజ్యోతి) : సంబంధిత కాంపిటెంట్ అథారిటీల నుంచి అనుమతులు పొంది, వివిధ దశల్లో ఉన్న ప్రాజెక్టులు లేదా లే అవుట్ల ప్రమోటర్లు, బిల్డర్లందరూ ఏపీ రెరాలో ఆయా ప్రాజెక్టుల నమోదు కోసం ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఏపీ రెరా ఒక ప్రకటనలో తెలిపింది. నిబంధనల ప్రకారం వారు పెనాల్టీ చార్జీలతోపాటు దరఖాస్తులను సమర్పించాలని పేర్కొంది. ఇలా చేయడంలో విఫలమైన రియల్టర్లకు సంబంధించిన ప్రాజెక్టులపై ఏపీ రెరా చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. సంబంధిత కాంపిటెంట్ అథారిటీల ద్వారా తమ కొత్త ప్రాజెక్టులు, లే అవుట్లకు అనుమతులను పొందిన ప్రమోటర్లందరూ వాటికి సంబంధించిన లే అవుట్ ప్రణాళికలను అవి ఆమోదించిన తేదీ నుంచి 45 రోజుల్లోగా ఏపీ రెరా వద్ద వాటి నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

Scanned by CamScanner

# గడువులోగా రెరా అనుమతి తీసుకోవాలి

ఈనాడు, అమరావతి: కొత్త లేఅవుట్లు, ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టుల కోసం పట్టణ స్థానిక సంస్థలు, నగరాభివృద్ధి సంస్థల నుంచి అనుమతులు తీసుకున్న సంస్థలు.. 45 రోజుల్లోగా స్థిరాస్తి వ్యాపార నియంత్రణ అభివృద్ధి సంస్థ (రెరా)లో రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆసంస్థ ఛైర్మన్ వి. రామనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15లోగా అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

Scanned by CamScanner